www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 17, నవంబర్ 2025 పేజీలు:4

# తొర్రూర్‌లో లక్ష దీపోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఝాన్సీ రాజేందర్‌రెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 17:

తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా నిర్వహించిన లక్ష దీపోత్సవ కార్యక్రమం ధార్మిక రీతిలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా టీపీసీసీ మిగతా 2లో..

# శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



- కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా సోమేశ్వర స్వామిని దర్శించుకున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/మచ్చ శ్రావణ్)-నవంబర్ 17:

కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ ముఖ్యమైన రోజును పురస్కరించుకుని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా, టీపీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు: కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని ఆలయ మిగతా 2లో..



# ముగిసిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలు

- బాల, బాలికల విభాగంలో విజేతగా ఖమ్మం రన్నరప్‌గా వరంగల్, మహబూబ్ నగర్ జట్లు






# అభివృద్ధే లక్ష్యం

- మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 17:

తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గంలోని ప్రతి రోడ్డును డబల్ రోడ్డు చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణ ఏర్పాటు చేసి. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌కు కృషి చేస్తున్నట్లు ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి మిగతా 2లో..

# ముగిసిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలు

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-నవంబర్ 17:

మూడు రోజులపాటు రాష్ట్రంలోని పలు జట్ల నడుమ ఉత్సాహంగా, ఉత్కంఠగా కొనసాగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలు ముగిసాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) ఆధ్వర్యంలో 69వ అండర్ 19 నెట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడలు మండలంలోని గుర్తురు గ్రామ ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి జట్లు పాల్గొనగా హోరా హోరీగా సాగిన ఈ పోరులో బాలుర, బాలికల విభాగాల్లో ఖమ్మం జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్ లో బాలుర విభాగంలో మహబూబ్ నగర్ పై ఖమ్మం 14 -15 పాయింట్లు తో విజయం సాధించింది. మూడవ స్థానానికి హైదరాబాద్, వరంగల్ జట్లు తలపడగా హైదరాబాద్ 15 -14 స్కోరుతో కైవసం చేసుకుంది. బాలికల విభాగంలో వరంగల్ జట్టుపై ఖమ్మం 16-10 స్కోర్ తో ఆధిక్యం కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. వరంగల్ రన్నరప్ గా నిలిచింది. నిజామాబాద్ పై మెదక్ 5-9 స్కోరుతో తృతీయ స్థానం నిలబెట్టుకుంది. అనంతరం ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో విజేతలకు ఎంఈఓ ఎం. బుచ్చయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. క్రీడలు స్నేహ సంబంధాలను మెరుగుపరచడానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని ఎంఈఓ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పొందిన సర్టిఫికెట్ విద్యా, ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడుతుందన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వం 2 శాతం రిజర్వేషన్ కల్పిస్తుందని, దాన్ని సద్వినియోగం చేసుకొని అవకాశాలు పొందాలని కోరారు. విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ పరిశీలకులు సమ్మయ్య, కోఆర్డినేటర్ పివి రమణ, ఎస్‌జిఎఫ్ఐ సహాయకులు సిహెచ్ ఐలయ్య, పీడీలు కొప్పుల శంకర్, ప్రభాకర్, వరప్రసాద్, జిల్లా నెట్ బా ల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేష్, చంద్రభాను పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి)

వెంకటరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో మిర్యాలగూడ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి డిపాజిట్ దక్కలేదని, టీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలుగా చీలిపోయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం చరిత్రలో నిలబడే విధంగా 60 వేల కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే తెలిపారు. 22 నెలల కాల వ్యవధిలో తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుండడంతో వారి ఆశీర్వాదంతో మరో 10 ఏళ్ల కాలం అధికారంలో ఉండబోనున్నట్లు జోస్యం చెప్పారు.ఉమ్మడి జిల్లా కార్యకర్తల త్యాగంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ఎస్పీ చరక్ చంద్ర పవర్, ఆర్అండ్‌బి అధికారుల్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి)

అర్చకులు స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, విశేష అలంకరణ వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు ఝాన్సీ రాజేందర్‌రెడ్డి స్వామి వారి దర్శనం అనంతరం, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ముఖ్య నాయకులు దేవాలయాలు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# తొర్రూర్‌లో లక్ష దీపోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు వారు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారుకార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపోత్సవాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి సాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.











# రైతు సంక్షేమమే సొసైటీ లక్ష్యం




**వేములపల్లి నవంబర్ 17(ఫోకస్ న్యూస్)**
రైతు సంక్షేమమే సొసైటీ లక్ష్యమని పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలు సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం పరిధిలో 2,356 మంది సభ్యులు ఉన్నారని, వారికి స్వల్పకళిక, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామన్నారు. సంఘం ద్వారా ఎరువులు, విత్తనాలు సకాలంలో అందిస్తున్నామన్నారు. దానితోపాటు అమ్మకాల ద్వారా రైతులకు లాభాలు అందించే దిశగా సంఘం నడుస్తుందన్నారు. సమస్యలను అధిగమించి విత్తనాలు, ఎరువులు రైతుల ఇబ్బందులు పడకుండా చేశామన్నారు. సహకార సంఘం ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా మార్కెటింగ్ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. దానికోసం 2000 రూపాయల వాటా దానం చెల్లించినట్లయితే సంఘానికి కేంద్ర ప్రభుత్వం నిధులు చెల్లించి రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది అన్నారు. అనంతరం రైతులకు ఎరువులు పొందడానికి గుర్తింపు కార్డులు అందజేశారు. దీని ద్వారా ఎరువులు పక్కదారి పట్టకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ ,ఏ ఈ ఓ నితిన్ నాయక్, మాజీ చైర్మన్ జె రాములు గౌడ్ ,వైస్ చైర్మన్ వల్లపు దాసు పద్మ ,డైరెక్టర్లు శంకర్ రెడ్డి, మాధవరెడ్డి, సీఈవో రవీందర్రావు, సిబ్బంది యాదగిరి ,శేఖర్ ,నాగరాజు, గిరి, జీవన్ కుమార్ ,సురేంద్ర చారి, రైతులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఏ ల ఆధ్వర్యంలో ఆత్మలింగ దీపారాధన

**నాచారం, నవంబర్17( నేటి ఫోకస్ న్యూస్):**
కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా కాప్రా సర్కిల్‌లోని హెచ్ఎమ్‌టి పార్కు వద్ద ఎస్ఎఫ్ఏలు మరియు కార్మికులే స్వయంగా ఆత్మలింగ దీపారాధన నిర్వహించారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా, పరమ శివభక్తితో వారంతా కలిసి దీపాలు వెలిగించి శివలింగాన్ని ఆలయించారు. పండితులు లేకుండానే భక్తులు స్వయంగా సాంప్రదాయానుసారంగా దీపారాధన చేయడంతో కార్యక్రమం సాదాసీదాగానే సాగింది. కార్మికులే ముందుండి ఏర్పాట్లు చూసుకోవడంతో వాతావరణం భక్తిమయం అయింది. కర్తీకత్వం ముగింపునకు చిహ్నంగా నిర్వహించిన ఈ దీపారాధనలో ఎస్ఎఫ్ఏలు చిదురాల యాకస్వామి, పద్మ, లలిత, భూలక్ష్మి మరియు కార్మికులు పాల్గొన్నారు.



## డిఎంహెచ్ఓ ను ఘనంగా సత్కరించిన ఎస్సీ ఎస్టీ తెలంగాణ ఉద్యోగుల సంఘం

**నేటి ఫోకస్ న్యూస్: భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్. 17**
సంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వసంత్ రావు ముదిలి కి తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఘనస్వాగతం తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వసంత్ రావు ముదిలికి డిఎంహెచ్ఓ తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో ఎస్టీ ఎస్సీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సుక్కల్ల నాగరాజు, డాక్టర్ శంకర్, సుభాష్ రాథోడ్, కెంపుల రాజు, సుక్కల్ల శ్రీకాంత్, కెంపుల శేఖర్, టి ఎస్ ఎన్ సి సి చైర్మన్ ఐజక్ తదీతరులు పాల్గిన్నారు.

## గ్రామీణ అభివృద్ధిని బలోపేతం చేయడమే సహకార సంఘాలు లక్ష్యం : విజారత్ అలీ అసిస్టెంట్ డైరెక్టర్



**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 17**
సంగారెడ్డి లోని ఆదర్శ గవర్నమెంట్ మ్యూచువల్ ఏ డేట్ కోఆపరేటివ్ సొసైటీ కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా సహకార సంఘాల వారోత్సవాలను నిర్వహించారు. సహకార సంఘాల ద్వారా గ్రామీణ అభివృద్ధిని బలోపేతం చేయడమే ముఖ్య లక్షమని సంగారెడ్డి జిల్లా కో-ఆపరేటివ్ విభాగం అసిస్టెంట్ రిజిస్టర్ విజారత్ అలీ అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా కాకుండా ఒకరికొకరు సహకరిస్తూ సమాజాభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు. సహకార సంఘాల వారోత్సవాల గురించి కోపరేటివ్ విభాగం సీనియర్ ఇనిస్పెక్టర్ ఎ.అంజయ్య వివరించారు. ఆదర్శ జిమెక్స్ కాలనీ అభివృద్ధి మరియు జిమాక్సి కాలనీ సంఘం యొక్క కార్యక్రమాల గురించి కాలనీ అధ్యక్షులు బి యే-సయ్య సభ్యులకు వివరించారు.

అనంతరం సహకార సంఘాల జెండాను ఎగురవేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విమాక్స్ కాలనీ అధ్యక్షులు బి యేసయ్యా, ఉపాధ్యక్షులు. డి.అంజయ్య, కార్యదర్శి గోవింద్ రెడ్డి, కోశాధికారి సతీష్ తివారి, డైరెక్టర్లు భాగ్యలక్ష్మి, సురేష్, నారాయణ సభ్యులు పాల్గొన్నారు.

## తోరూర్‌లో లక్ష దీపోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ నవంబర్ 17:**



తోరూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యం లో కార్తీకమాసం సందర్భంగా నిర్వహించిన లక్ష దీపోత్సవ కార్యక్రమం ధార్మిక రీతిలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు వారు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు కార్యక్రమం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపోత్సవాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి సాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో బీఆర్టీయూ గెలిపించండి: మధుసూదనాచారి



**నాచారం, నవంబర్ 17 (నేటి ఫోకస్ న్యూస్):**
ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో బీఆర్టీయూని గెలిపించాలని శాసనమండలి ఫ్లోర్ లీడర్ మధుసూదనాచారి కార్మికులను కోరారు. నాచారంలో బీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి, డీపీఎస్ అధ్యక్షుడు వేముల మారయ్య ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం తాను అండగా ఉంటానని, బాణం గుర్తుపై ఓటు వేసి బీఆర్టీయూను గెలిపించాలని సూచించారు. డీపీఎస్ యాజమాన్యం బీఎంఎస్‌కు సహకరిస్తోందని కార్మికులు గమనించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, మాజీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ నారాయణ, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాయకులు హమాలి శ్రీనివాస్ పాల్గొన్నారు. మంచి వేతన ఒప్పందం అందించే దిశగా కృషి చేస్తామని యూనియన్ నేతలు తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, నాయకులు నాగేశ్, రాందాస్, అశోక్ తదితరులు హాజరయ్యారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మైనార్టీ విద్యార్థులు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 17**



రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు స్థానిక మైనారిటీ బాలికల గురుకులం విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల వరంగల్ లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలకు విద్యార్థులు బి.దీక్ష, బి.సుస్మిత, బి.నందిని, ఎండి షరీన్,జి.రుషిత,ఎస్.కె జోహార లు హాకీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.
దాంతోపాటు ఇటీవల నెల్లూరులో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన షాహిన్ ముస్ని, జి. శ్రుతిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు కళ్యాణి, ఉమలను ప్రిన్సిపాల్ పసునూరి వనజ అభినందించారు. క్రీడల్లో రాణిస్తే విద్య, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని కోరారు.

# పెద్దాపూర్ గ్రామంలో సర్వీస్ రోడ్ నిర్మించాలని స్థానిక తహసిల్దార్‌కి వినతి పత్రం



**నేటి ఫోకస్ న్యూస్ : స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి నవంబర్ 17**

భారతీయ జనతా పార్టీ సదాశివపేట మండల పార్టీ ఆధ్వర్యంలో పెద్దాపూర్ గ్రామంలో గల సర్వీస్ రోడ్ నిర్మించాలని కలెక్టర్ స్థానిక తహశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షుడు కరణం ఆదిత్య గారు మాట్లాడుతూ 2018 లోనే ఆర్డర్స్ వచ్చిన ఇప్పడి వరకు కూడా సమస్య పరిష్కరించాకుండా స్థానిక కాంగ్రెస్ మరియు బి ఆర్ స్ నాయకులకు కొమ్ము కాస్తూ ఇప్పటి వరకు అధికారులు చర్య తీసుకోలేదు. ఇప్పటికైనా 15 రోజులలో ఈ సమస్య పరిష్కరించాలని లేదంటే జాతీయ రహదారిను దిగ్బంధం చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామస్థులు సత్యనారాయణ గౌడ్, మహేష్ గౌడ్ జిల్లా నాయకులు అంబదాస్, ప్యాలారం జగన్నాథ్ రెడ్డి, జంజీరాల విజయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు నామ హరిష్, ఉక్కిస భరత్ యాదవ్, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్, విఠల్, రమేష్, శ్రీకాంత్, కాశీనాథ్, ప్రశాంత్, లక్ష్మణ్, నాగరాజు, సుభాష్ , దుర్గరాజ్, యం.ప్రశాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీకృష్ణ , నర్సింలు,చంద్రశేఖర్, అరవింద్, రవి, సాకేత్, స్నేహిత్, సాయిచరణ్ , కె అనిల్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## బకాయిలు చెల్లించకుంటే ఆర్ఆర్ యాక్టు ద్వారా ఆస్తులు జప్తు చేస్తాం: ఆర్డీవో డిఎస్ వెంకన్న

### బకాయిలు చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలి

**నేటి ఫోకస్ పాలకుర్తి:17-11-2025**

పాలకుర్తి: శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి బకాయి ఉన్న టెండర్ దారులు వెంటనే బకాయిలు చెల్లించకుంటే ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం బకాయి ఉన్న టెండర్ దారుల ఆస్తులు జప్తు చేస్తామని స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో వెంకన్న హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలయానికి బకాయి ఉన్న టెండర్దారులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 2008 నుండి టెండర్ల బకాయిదారులు ఆలయానికి డబ్బులు చెల్లించడం లేదని, బకాయిదారులు పది రోజుల్లోగా డబ్బులు చెల్లించాలని, లేకుంటే ఆర్ఆర్ యాక్ట్ ( రెవెన్యూ రికవరీ యాక్ట్ ) ద్వారా బకాయి టెండర్ దారుల ఆస్తులను జప్తు చేస్తామని, ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను నిలుపుదల చేస్తామని తెలిపారు. ఈనెల 25న మరోసారి బకాయి టెండర్ దారులతో సమావేశం నిర్వహిస్తామని ఆర్డీవో తెలిపారు. టెండర్ బాకాదారులు డబ్బులు చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆర్డీవో కోరారు. సమావేశములో రేవున్యూ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## యువతి అదృశ్యం - కేసు నమోదు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 17**



మండల పరిధిలో ఓ యువతి అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. షాపింగ్ కోసం ఇంటి నుండి వెళ్లిన యువతి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మే-రకు కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన పాక యాకమ్మ%-%యాకయ్య దంపతుల చిన్న కుమార్తె స్వాతి (20) ఇంటర్ వరకు చదివి, గత మూడేళు ్లగా ఇంటి వద్దే ఉంటోంది. ఈనెల 16వ తేదీ ఉదయం స్వాతి తల్లిదండ్రులు, అన్నయ్య అజయ్‌తో కలిసి వ్యవసాయ పనుల నిమిత్తం పొలంలో ఉన్న బావి వద్దకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి చేరుకున్నప్పుడు స్వాతి ఇంట్లో కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆరా తీయగా, అదే రోజు ఉదయం 11 గంటల సమయంలో గ్రామానికి చెందిన ఓ మహిళతో కలిసి షాపింగ్ కోసం తొర్రూరుకు వెళ్లిందని తెలిసింది. అనంతరం "నాకు కొంత పని ఉందని" చెప్పి స్వాతి ఆ మహిళ నుంచి విడిపోయింది. ఆమె ఒక్కతే ఇంటికి తిరిగి వచ్చింది. రోజంతా బంధువులు, స్నేహితుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో వెతికినా స్వాతి ఆచూకీ లభించలేదు. దీంతో స్వాతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. యువతి ఆచూకీ తెలిసిన వారు వెంటనే పెద్దవంగర పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్సై కోరారు.

# రైతులకు సాగు చట్టాల అవగాహన అత్యంత అవసరం

### విత్తనం వేయడం నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో చట్టాలపై స్పష్టత అవసరం

### భూ హక్కుల పరిశీలన ప్రతి రైతు తప్పనిసరిగా చేయించుకోవాలి

### రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్ సూచనలు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 17**

వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తగ్గించడానికి, సాగు ప్రక్రియలో జరిగే ప్రతి చర్యకు సంబంధించిన చట్టాలు తెలుసుకోవడం అత్యంత కీలకమని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు, భూభారతి చట్ట రూపకర్త భూమి సునీల్ స్పష్టం చేశారు. లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో సాగుతున్న సాగు న్యాయ యాత్ర భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన ప్రసంగించారు.



భూమి సునీల్ మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయం ఒక సాధారణ జీవనాధారంగా కాకుండా వ్యాపారంలా మారిపోతోందని, భూమిని సిద్ధం చేయడం నుంచి పంటను మార్కెట్‌కు విక్రయించే వరకు రైతులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో అమలులో ఉన్న 154 వ్యవసాయ చట్టాలు రైతులకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. విత్తనాల నాణ్యత, ఎరువుల వినియోగం, భూ వివాదాలు, మార్కెట్‌లో దళారుల మోసాలు, పంట బీమా సమస్యలు వంటి అంశాల్లో ఈ చట్టాలు రైతులను లబ్ధి పొందేలా చేస్తాయని ఆయన వివరించారు.

సాగు న్యాయ యాత్ర లక్ష్యాలు వివరించిన సునీల్, మొత్తం 3 వేల కిలోమీటర్లపాటు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి 1000 గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 3 జిల్లాల్లో 1200 కిలోమీటర్ల యాత్ర పూర్తి చేసి 10,000 మందికి పైగా రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ అవగాహనను రైతులు తమ గ్రామాల్లో మరింత మందికి చేరవేయాలని, లక్షమందికి సమాచారం అందించాలనే లక్ష్యంతో యాత్ర కొనసాగుతోందని చెప్పారు.

కొత్తగా అమలులోకి వచ్చిన భూభారతి చట్టం దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తోందని సునీల్ పేర్కొన్నారు. ప్రతి రైతు భూ హక్కుల పరిశీలన తప్పనిసరిగా చేయించుకోవాలని, దాంతో భూ వివాదాలు, సర్వే సమస్యలు గణనీయంగా తగ్గుతాయని సూచించారు.

లీఫ్స్ సంస్థ సలహాదారు కరుణాకర్ దేశాయ్ మాట్లాడుతూ, రైతులు సాగు చట్టాలను అర్థం చేసుకుని పాటిస్తే చాలా సమస్యలు ముందుగానే పరిష్కారమవుతాయని అన్నారు. సమగ్ర భూ సర్వే పూర్తి అయితే భూసంబంధిత అంశాల్లో స్పష్టత వస్తుందని, భూభారతి చట్టం రైతులకు దీర్ఘకాలిక రక్షణ కల్పించే చట్టమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, వ్యవసాయాధికారి స్వామి నాయక్, ఆర్ఐ భూక్యా లష్కర్, ఏఈవోలు రాజు, విశ్వశాంతి తదితర అధికారులు పాల్గొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్, నాయకులు ప్రవీణ్ రావు, శ్యాం, రవీందర్ రెడ్డి, మల్లికార్జున చారి, లింగమూర్తి, వెంకన్న, రాములు, పంతులు, దేవేంద్ర, మంజూల, అశ్విని పాల్గొన్నారు. అదేవిధంగా సాగు న్యాయ యాత్ర సభ్యులు జీవన్, అభిలాష్, మల్లేష్, ప్రవీణ్, రవి, సందీప్‌తో పాటు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# యువకుడిని బలి తీసుకున్న అజాగ్రత్త డ్రైవింగ్

### తండ్రి నడిపిన ట్రాక్టర్ టైర్ కిందపడి కుమారుడు మృతి

**తొర్రురు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 17**



తండ్రి అజాగ్రత్తగా నడిపిన ట్రాక్టర్ ప్రమాదానికి 17 ఏళ్ల యువకుడు బలయ్యాడు. తొర్రురు మండలం పోలేపల్లి గ్రామ శివారులో జరిగిన ఈ విషాద ఘటన గ్రామంలో విషాదచాయలు మేల్కొలిపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంు పోలేపల్లి గ్రామానికి చెందిన ధరావత్ వనిత, ధరావత్ విశ్వనాథ్ దంపతుల కుమారుడు ధరావత్ రామచరణ్ (17) తన తండ్రితో కలిసి వారి %ు+26ు%1339/40 నంబర్ ట్రాక్టర్‌పై పొలంలో వడ్లను తీసుకురావడానికి వెళ్లాడు. ఈ సమయంలో విశ్వనాథ్ ట్రాక్టర్‌ను ఒడ్డి ఎక్కించే సమయంలో అజాగ్రత్తగా నడపడంతో, ట్రాలీలో ఉన్న రామచరణ్ ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. పడగానే ట్రాక్టర్ ట్రాలీ చక్రం అతని మెడపై నుంచి గుద్దుకుపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి ధరావత్ వనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు విశ్వనాథ్‌పై కేసు నమోదు చేసి, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.